RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | ఆదివారం | 07 -01 - 2024
సంపుటి: 1 | సంచిక : 233 | పేజీలు : 4 | వెల : 5/-



## బాపు టూర్!

- గులాబీబాస్ త్వరలో ప్రజాయాత్ర
- పలు జిల్లాలకు బీఆర్ఎస్ అధినేత
- ప్రజలు, పార్టీ శ్రేణులతో మీటింగ్
- జనంలోకి రానున్న మాజీ సీఎం కేసీఆర్
- మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడి




హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖ-ర్‌రావు జిల్లాలలో పర్యటిసా-రని ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీష్‌రావు వెల్లడించారు. శనివారం తెలంగాణ భవన్‌లో పెద్ద పల్లి పార్లమెంటు నియోజక వర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ త్వరగా కోలుకుంటున్నారని, సంపూర్ణ ఆరోగ్యవంతుడై ప్రజల మధ్యలోకి వస్తారని పేర్కొన్నారు. ఫిబ్రవరి లో తెలంగాణ భవన్‌కు వచ్చి ప్రతి రోజూ కార్యకర్తలను కలుస్తా రని వెల్లడించారు.ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్‌ను తొలగించలే-రు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లపై కేసీఆర్ గుర్తును తొలగించినా తెలంగాణ ప్రజల గుండెల నుంచి తొలగించలేరని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను రద్దులు చేస్తూ వాయిదాలు వేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యల పై ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ కార్యకర్తల పై కక్ష సాధింపు చర్యలకు దిగితే ఎమ్మెల్యేలంతా బస్సు కట్టుకుని బాధితుల వద్దకు వెళ్లి ప్రభుత్వాన్ని

మిగతా 2వ పేజీలో...

## కోటి దాటిన దరఖాస్తులు



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : తెలంగాణలో ఆరు గ్యారంటీల కోసం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం దరఖాస్తు గడువు నేటితో ముగిసింది.. ప్రారంభమైన తొలి రోజు నుంచే జనాల నుంచి భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. డిసెంబల్ 28 నుంచి ప్రజాపాలన కోసం ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు కోటీ 8 లక్షల 94వేల 115 ప్రజాపాలన దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. ఇందులో ఆరు గ్యారంటీల కోసం 93లక్షల 38వేల111 అప్లికేషన్‌లు వచ్చాయి. 15,55, 704 దరఖాస్తులు ఇతర అంశాలపై అర్జీలుగా అధికారులు తెలిపారు. చివరి రోజు కావడంతో శనివారం మరిన్ని దరఖాస్తులు వచ్చే ఛాన్స్ ఉందని అధికారులు అంచనా వే-స్తున్నారు. ఇప్పటి వరకు పన్నెండు వేలకుపైగా గ్రామ పంచాయితీల్లో మూడు వేలకుపైగా మన్సిపాలిటీ వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించిన అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. డిసెంబర్ 28న ప్రారంభమైన ప్రజాపాలన డిసెంబర్ 31, జనవరి 1 న మాత్రమే సెలవు ఇచ్చారు. అంటే సుమారు వారం రోజుల పాటు సాగిందీ కార్యక్రమం. అసెంబ్లీ ఎన్నికల టైంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలతోపాటు మరిన్ని ప్రభుత్వ పథకాల కోసం ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ కార్యక్రమాన్ని ప్రతి నాలుగు నెలలకోసారి నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గ్రామసభల్లో దరఖాస్తు ఇచ్చేందుకు వీలు పడని వాళ్లు స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ ఆఫీస్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఎన్నికల టైంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అందుకే ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఆ దిశగానే చర్యలు చేపట్టింది. ఇప్పటి వరకు అందుకున్న దరఖాస్తులను స్క్రూటీనీ చేసే ప్రక్రియను చేపట్టింది. వీటిని ముందు ఆన్‌లైన్ చేయనున్నారు. ఇవాళ్టి నుంచి ఆ పని



మిగతా 2వ పేజీలో...

## కాంగ్రెస్‌కు జాతక కష్టాలు



- జ్యోతిష్యుడు వేణుస్వామి భాష్యం
- రాజకీయాలో కలకలం రేపుతున్న జోష్యం
- గ్రహదోషంతో ప్రభుత్వానికి ముప్పు
- వర్గపోరుకు దారితీస్తుందా అనే సందేహాలు

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా కొనసాగలేరా.. అంటే అవుననే అంటున్నారు సెలబ్రిటీ జోతిష్యుడు వేణుస్వామి. ఆయనకు పదవీగండం ఉందని పేర్కొంటున్నారు. అయితే ఆయనను ఎవరు దించుతారు.. విపక్ష బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందా.. లేక కాంగ్రెస్‌లో వర్గపోరు మళ్లీ రచ్చకెక్కుతుందా.. అంటే మాత్రం సమాధానం చెప్పడం లేదు. నూతన సంవత్సరం సందర్భంగా సెలబ్రిటీలంతా తమ వేడుకల్లో ఉన్నారు. ఈ సందర్భంగా వేణుస్వామి చేసిన కామెంట్స్ ఆసక్తిగా మారాయి. రాజకీయ, సిని సెలబ్రిటీల గురించి కూడా ఆయన ఆసక్తికర విషయాలు తెలిపారు. వచ్చేది క్రోధినామ సంవత్సరం అని, ఈ సంవత్సరం రాజు కుజుడు, మంత్రి శని అని తెలిపారు. ఈ రెండు కూడా ఎక్కువగా చెడు ప్రభావాలు ఇచ్చేవే అని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మహమ్మారి పీడిస్తుందని తెలిపారు.కుజుడు, శని రాజు, మంత్రిగా ఉన్నందున ఈ ఏడాది గొడవలు ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. భారత దేశంలో ఈ సంత్సరంలో రాష్ట్రాల మధ్య గొండవలు లేదా కేంద్రం, రాష్ట్రాల మధ్య గొండడలు జరుగుతాయని తెలిపారు. కేంద్రంలో ఉన్న ప్రముఖ నాయకులకు అనారోగ్య సమస్యలు వస్తా-యని తెలిపారు. రాష్ట్రాలకు సంబంధించి ముఖ్యమంత్రి, ఉప

మిగతా 2వ పేజీలో...



## ఆదిత్య ఎల్ 1 సక్సెస్

గతేడాది చంద్రుడు దక్షిణ ధ్రువంపై చంద్రయాన్ 3 ని సాఫ్ట్ ల్యాండింగ్ చేసి చరిత్ర సృష్టించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో.. సూర్యుడి గుట్టు విప్పేందుకు నింగిలోకి పంపించిన ఆదిత్య ఎల్ 1 ప్రయోగాన్ని కూడా విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.

2లో

## హైదరాబాద్‌లో మాజీ రాష్ట్రపతి కోవింద్



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : హైదరాబాద్ పర్యటనలో ఉన్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఘన స్వాగతం లభించింది. భాగ్య నగరంలో బిజీ బిజీగా గడిపిన ఆయన పలువురు ప్రముఖులతో భేటీ అయ్యారు. శనివారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైన రామ్‌నాథ్ కోవింద్, అనంతరం పలువురితో సమావేశమయ్యారు. ఈక్రమంలోనే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను మహా రాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ కలుసుకున్నారు. రాజ్ భవన్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ రాష్ట్రపతికి పుష్పగుచ్ఛం ఇచ్చి.. శాలువ కప్పి సత్కరించారు. వీరిద్దరు కాసేపు

మిగతా 2వ పేజీలో...




## గులాబీతోటలో అవినీతి పందిరి!

- గులాబీ నేతల అక్రమాలపై చెవులుకొరుక్కుంటున్న ప్రజలు
- జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త తీరుపై చర్చోపచర్చలు
- పందుల బెడద ఉందనే ఫిర్యాదుతో వాటితోనే వ్యాపారం
- కాంగ్రెస్‌పై విమర్శలతో సోషల్‌మీడియాలో కౌంటర్ పోస్టులు
- బీఆర్ఎస్ పాలనలో అవినీతి రాజ్యమేలిందంటూ విమర్శలు
- పార్లమెంటు ఎన్నికల ముందు రసవత్తరంగా రాజకీయాలు

భారత రాష్ట్ర సమితి నాయకుల దోపిడీ పర్వాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. చివరికి ఆ పార్టీ నాయకులు పందులను కూడా వదలలేదు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని జడ్చర్ల మున్సిపాలిటీలో చైర్ పర్సన్ భర్త ఏకంగా అక్కడి ప్రజల పందులనే అమ్ముకున్నాడు. మున్సిపాలిటీలో పందుల బెడద వల్ల ఆమె ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఫిర్యాదు చేయడంతో.. పందుల పెంపకం దారులను పోలీసుల సహాయంతో నిర్భందించి ఆ పందులను విడుదలవారీగా అమ్మాడు.

3లో

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## నారాయణ కాలేజీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్..



**250 మంది విద్యార్థినులకు అస్వస్థత**

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** నారాయణ కళాశాల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. మల్లంపేట్ ౹ాఖీఖీ బ్రాంచ్ గర్ల్స్ క్యాంపస్‌లో ఫుడ్ పాయిజన్ కారణంగా ఏకంగా 250 విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతోతీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాలం చెల్లిన పదార్థాలను ఉపయోగిస్తూ ఆహారం వండుతున్నారని విద్యార్థినిలు ఆరోపిస్తున్నారు. అంతేకాదు, మంచినీరు సైతం పరిశుభ్రంగా ఉండటంలేదని, వంటశాల అపరిశుభ్రంగాఉంటోందని, ఆహారం విషయంలో కానీ, శుభ్రత విషయంలో కానీ నాణ్యత పాటించడంలేదని విద్యార్థినిల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఫుడ్ పాయిజన్‌తో అస్వ-స్థతకు గురయిన 200 మందివిద్యార్థినిలను కళాశాల యాజమాన్యం ఇంటికి పంపించివేసింది. కళాశాలలో 2 వేలమందికి పైగా విద్యార్థినిలు ఉండటంతో వారి ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కేసీఆర్‌దే చీటింగ్ పేటెంట్ రైట్



**జగిత్యాల, ప్రభాతసూర్యుడు :**
చక్కర కర్మాగారం తెరిపించేందుకు జనవరి నెలలో మన ప్రారంభానికి సంబంధించిన ప్రక్రియ మొదలవుతుందని, వస్తున్న చక్కర కర్మాగారాన్ని మూసివేసి టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం చెందిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. చీటింగ్ కు పెంటేంట్ రైట్ ఉందంటే అది కేవలం కేసీఆర్ కే ఉంటుందని ఎద్దేవా చేశారు. కోరుట్ల శివారులో ఉన్న వెటర్నరీ కాలేజీకి జువ్వాడి రత్నాకర్ రావు పేరును పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు దానికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకులను 420గా అభివర్ణించడం విడ్డూరంగా ఉందని ,ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి అమలు చేయని వాళ్ళు 420 గా అభివర్ణిస్తారని అలా చేయలేని నిజమైన ఫోర్ ట్వంటీ కెసిఆర్ అని ఎద్దేవా చేశారు,రేవంత్ రెడ్డి చెప్పినదాని ప్రకారం చక్కర కర్మాగారం పునర్ ప్రారంభం కోసం కమిటీ వేసి ప్రక్రియ ప్రారంభించేందుకు ముందుకెళ్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 30 రోజులు కూడా గడవకముందు అభివృద్ధి కార్యక్రమాలు ఏం చేస్తున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు 2014 తెలంగాణ రాకముందు బీడీ కార్మికులు గా గుర్తింపు పొందిన వారికి మాత్రమే ఇప్పటివరకు పెన్షన్ ఇచ్చారని ఇది మరి దౌర్భాగ్యమైన చర్యగా భావిస్తున్నట్టు తెలిపారు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ వచ్చే విధంగా చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణంలోని ఐదుగురు కౌన్సిలర్లు అలాగే మునిసిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్ తో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## బాపు టూర్!

మొదటిపేజీ తరువాయి..

నిలదీస్తామని హెచ్చరించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. 'తెలంగాణ కోసం ఉద్యమం లో రాజీనామాలు చేశాం తప్ప రాజీ పడలేద'ని అన్నారు. ప్రభుత్వ తీరును చూ-స్తుంటే ఏడాదిలోనే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదనిపిస్తోందని తెలిపారు. ప్రభుత్వానికి అందజేసిన ధాన్యం డబ్బులను, రైతు బంధు పథకం డబ్బులను ప్రభుత్వం వేయలేదని పేర్కొన్నారు. పదేండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినా ప్రతిపక్షాల దుష్ప్రచారం వల్ల ఓడిపోయామని అన్నారు. ఓటమి స్పీడ్ బ్రేకర్ లాంటిది.. అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం మొన్నటి ఎన్నికలు కేవలం స్పీడ్ బ్రేకర్ లాంటిదని అన్నారు. 'తొలిసారి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నాం, సత్తా ఏమిటో చూపిద్దామని ' కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకునేందుకు కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని, ముందు ముందు మంచి రోజులు వస్తాయని అన్నారు.





## అయోధ్య అక్షింతల వితరణ

**చిన్న శంకరంపేట -ప్రభాత సూర్యుడు :**
శ్రీరామ జన్మభూమి తీర్థం ట్రస్ట్ చిన్న శంకరంపేట ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అయోధ్య శ్రీరాముల అక్షింతలు స్థానిక హనుమాన్ దేవాలయంలో కలశపూజ చేసిన అనంతరం హనుమాన్ దేవాలయం నుండి సోమేశ్వర గణపతి దేవాలయం వరకు భక్తులు భజన సంకీర్తనలతో ఊరేగించారు .అనంతరం ప్రతి ఇంటికి అయోధ్య శ్రీ రాముల అక్షింతలు పంపిణీ చేశా-రు. ఈ సందర్భంగా బి జె పి మండల అధ్యక్షుడు పోగుల రాజు మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్యలో నిర్వహించే శ్రీరామ ప్రాణ ప్రతిష్ట అనంతరం ఆరోజు సాయంత్రం ఐదు గంటలకు ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్ద ఐదు దీపాలను వెలిగించి తమ ఇంటి య-జమానితో ఆశీర్వాదం తీసుకోవాలనీ , సనాతన ధర్మం హిందూ ధర్మం సుమారు ఐదు వందల సంవత్సరాలు పోరాడి అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం చేసుకోవడం హిందువులు గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ రాజిరెడ్డి, ఉపసర్పంచ్ జీవన్ ముదిరాజ్, జాల రవి, వెల్ది సంతోష్ , రాచర్ల నరేంద,ర్ ,వనం నర్సింలు, జంగం మల్లికార్జున్ ,,యాచం వెంకన్న, ,ఎలాబోయిన బాబు, తుమ్మ శంకర్, వీరమల్లి లక్ష్మీనారాయణ, గురుమూర్తి, రజిత,నవనీత, సుజాత, సరళ భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ రద్దు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
హైదరాబాద్‌లో జరగాల్సిన ఫార్ములా ఈ రేస్ ను రద్దు చేశారు. ఈ-రేస్ సీజన్ 10కు చెందిన నాలుగవ రౌండ్ హైదరాబాద్‌లో ఫిబ్రవరి 10వ తేదీన జరగాల్సి ఉంది. అయితే ఆ రేస్‌ను రద్దు చేస్తున్నట్లు ఫార్ములా ఈ రేస్ నిర్వాహకులు ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన మున్సిపల్ శాఖ.. హోస్ట్ సిటీ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు నిర్వాహకులు తెలిపారు. గత ఏడాది అక్టోబర్ 30వ తేదీ జరిగిన ఒప్పందాన్ని మున్సిపల్ శాఖ ఉల్లంఘించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రేస్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ఫార్ములా ఈ ఆపరేషన్స్.. మున్సిపల్ శాఖకు నోటీసులు జారీ చేసినట్లు చెప్పింది. కాంట్రాక్టును ఉల్లంఘించినందుకు నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నది. హోస్ట్ సిటీ అగ్రిమెంట్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు ఎఫ్ఈవో తెలిపింది.గత తెలంగాణ సర్కార్, ఫార్ములా ఈ మధ్య ఈరేస్ ఒప్పందం జరిగింది. కానీ ప్రస్తుతం తెలంగాణ సర్కార్ ఆ ఒప్పందాన్ని బ్రేక్ చేసింది. సీజన్ 10



రేస్‌లు జరగనున్న నగరాల్లో టోక్యో, షాంఘై, బెర్లిన్, మొనాకో, లండన్ నగరాలు ఉన్నాయి. జనవరి 13వ తేదీ నుంచి ఈ సీజన్ ప్రారంభం కానున్నది. మెక్సికోలోని హాంకూక్ లో తొలి రేస్ జరగనున్నది.తెలంగాణ సర్కారు తీసుకున్న తాజా నిర్ణయం తమను నిరాశపరిచినట్లు ఫార్ములా ఈ చీఫ్ చాంపియన్‌షిప్ ఆఫీసర్ ఆల్బర్టో లాంగో తెలిపారు. భారత్‌లో మోటర్‌స్పోర్ట్స్ అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసినట్లు చెప్పారు. వరల్డ్ చాంపియన్‌షిప్ రేస్ ఈవెంట్‌ను హైదరాబాద్ నిర్వహించడం కీలకమైందని, కానీ దురదృష్టవశాత్తు తెలంగాణలో ఏర్పడ్డ కొత్త సర్కార్ నిర్ణయం వల్ల ఆ ఈవెంట్‌ను నిర్వహించలేకపోతున్నట్లు ఆల్బర్టో తెలిపారు.గత ఏడాది జరిగిన ప్రారంభోత్సవ రేస్ చాలా సక్సెస్ అయ్యిందని, ఆ రేస్ వల్ల ఆ ప్రాంతంలో సుమారు 84 మిలియన్ల డాలర్ల ఆర్థిక ప్రగతి జరిగిందని ఫార్ములా ఈ సీఈవో జెఫ్ డోడ్స్ తెలిపారు. భారతీయ భాగస్వాములు మహేంద్ర, టాటా కమ్యూనికేషన్స్ సంస్థలను అసంతృప్తికి గురి చేసినట్లు అయిందన్నారు.

## కోటి దాటిన దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభిస్తారు. ఆ ప్రక్రియను సంక్రాంతి తర్వాత అంటే జనవరి 17 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెటుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిదిలో 500పైగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 21 లక్షల 52 వేల 178 అప్లికేషన్‌లు వచ్చాయి. ఇందులో నాలుగు లక్షల దరఖాస్తులు కొత్త రేషన్ కార్డు ఇవ్వాలని రిక్వస్ట్‌లే. ఇందులో ఎక్కువ పాతబస్తీ నుంచి వచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. వచ్చిన అప్లికేషన్‌లను ఆన్‌లైన్ చేయడానికి భారీగా డీటీపీ ఆపరేటర్లను నియమించింది ప్రభుత్వం. వీరికి ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చింది. ఇప్పుడు అందుబాటులో ఉన్న వారితో వేగంగా పని జరగకపోతే మరికొంతమందిని నియమించాలని కూడా భావిస్తోంది. ప్రజల నుంచి భారీగా దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం



వారి అర్హతలను ఎలా నిర్ణయిస్తుందనే విషయంపై మాత్రం వివరాలు వెల్లడించలేదు. వచ్చే నెల నుంచి మహిళలకు 2500వేలు ఇస్తామని ప్రకటించిన వేళ అసలు ఎవరికి వస్తుంది ఈ పథకం కోసం ఎలాంటి అర్హతలు తెరపైకి తీసుకొస్తారనే ఉత్కంఠ ప్రజల్లో ఉంది.

## హైదరాబాద్‌లో మాజీ రాష్ట్రపతి కోవింద్

మొదటిపేజీ తరువాయి..

వివిధ అంశాలపై చర్చించుకున్నారు.కాగా, జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం.. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వచ్చిన రామ్‌నాథ్ కోవింద్‌ను చెన్నమనేని విద్యాసాగర్ రావు సమావేశమవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజా రాజకీయ పరిణామాలపై ఇద్దరు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం వీరిరువురు కలిసి రాజ్‌భవన్‌లోనే విందు ఆరగించారు.



## ఆదిత్య ఎల్ 1 సక్సెస్

**బెంగళూరు, ప్రభాతసూర్యుడు :**
గతేడాది చంద్రుడు దక్షిణ ధ్రువంపై చంద్రయాన్ 3 ని సాఫ్ట్ ల్యాండింగ్ చేసి చరిత్ర సృష్టించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో.. సూర్యుడి గుట్టు విప్పేందుకు నింగిలోకి పంపించిన ఆదిత్య ఎల్ 1 ప్రయోగాన్ని కూడా విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. 2023 సెప్టెంబర్ 2 వ తేదీన ప్రయోగించిన ఆదిత్య ఎల్ 1.. 127 రోజుల సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఇవాళ (శనివారం).. సూర్యుడికి సమీపంలోని లాగ్రాంజ్ పాయింట్ 1 వద్దకు చేరుకుంది. 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించిన ఆదిత్య ఎల్ 1 ను ఇస్రో శాస్త్రవేత్తలు నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టారు.ఐదేళ్ల పాటు ఈ ఆదిత్య ఎల్ 1 సేవలు అందించనుంది. సూర్యుడి గురించిన మరిన్ని విషయాలను సేకరించి భూమికి పంపించనుంది.ఇవాళ 63 నిమిషాల 20 సెకన్లపాటు ప్రయాణించిన తర్వాత ఆదిత్య ఎల్1 స్పేస్‌క్రాఫ్ట్‌ను భూమి చుట్టూ 235×19500 కిలోమీటర్ల దీర్ఘ వృత్తాకార కక్ష్యలోకి సాయంత్రం 4 గంటలకు విజయవంతంగా ఇస్రో శాస్త్రవేత్తలు చేర్చారు. ఇది భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాగ్రాంజ్ పాయింట్ 1 చుట్టూ ఉండే హాలో కక్ష్యలో పరిభ్రమించనుంది. అక్కడి నుంచి అది సూర్యుడిని పరిశీలించి భూమికి సమాచారాన్ని అందించనుంది. ఈ ఆదిత్య ఎల్ 1.. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో పంపిన తొలి అంతరిక్ష ఆధారిత అబ్జర్వేటరీ ప్రయోగం కావడం గమనార్హం. సెప్టెంబరు 18 వ తేదీ నుంచే సూర్యుడి శాస్త్రీయ సమాచారం సేకరించడం మొదలు పెట్టిన ఆదిత్య ఎల్ 1.. సెప్టెంబరు 19 వ తేదీ నుంచి సూర్యుడి దిశగా ప్రయాణం ప్రారంభించింది.అయితే ఈ ఆదిత్య ఎల్-1 కక్ష్యలో తిరుగుతూ సూర్యుడి గురించిన సమాచారాన్ని సేకరించేందుకు తన-తోపాటు తీసుకెళ్లిన పరికరాలను ఉపయోగించనుంది. సూర్యుడిపై ఏర్పడే సన్ స్పాట్స్, సౌర జ్వాలలు, కరోనల్ మాస్ ఎజెక్షన్స్ వంటి విషయాలపై అధ్యయనం చేస్తుంది. కాగా.. ఈ ఆదిత్య ఎల్ 1 సూ-ర్యుడిపై అడుగు పెట్టకున్నా.. సూర్యుడికి దూరంగానే ఉంటూ అక్కడ ఏర్పడే సౌర విద్యుదయస్కాంత ప్రభావాల గురించి ముందుగానే హెచ్చరిస్తుంది. దీని వల్ల అంతరిక్షంలో ఉన్న భారత శాటిలైట్లు, కమ్యూనికేషన్ వ్యవస్థకు ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవచ్చు. సౌర తుఫానులు దాటిపోయేంత వరకు మన శాటిలైట్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేఫ్టీ మోడ్‌లో ఉంచేందుకు సాయపడుతుందని ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ తెలిపారు.ఆదిత్య ఎల్-1 సౌర తుఫానులపై నిఘా ఉంచి అంతరిక్ష రక్షకుడిగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌కు జాతక కష్టాలు

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రులకు కూడా అనారోగ్యంతో ఇబ్బంది పడతారని తెలిపారు.ఇక వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీలో తిరిగి జగన్ పార్టీ వైసీపీ అధికారంలోకి వస్తుందని వేణుస్వామి తెలిపారు. జగన్ రెండోసారి ముఖ్యమంత్రి అవుతారని వెల్లడించారు. ఇదే సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పదవీ గండం ఉందని తెలిపారు. ఆయన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ గండం గట్టెక్కితే కాంగ్రెస్ ప్రభుత్వానికి తిరుగు ఉండదని షాకింగ్ విషయాలు తెలిపారు.తెలంగాణలో పదుల సంఖ్యలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు జైలుకు వెళ్తారని వేణుస్వామి తెలిపారు. తెలంగాణలో ఒక రాజకీయ నాయకుడి వారసుడి వ్యక్తిగత జీవితం సంచలనానికి దారితీసే అవకాశం ఉందని వెల్లడించారు. రాజకీయ నాయకుల తోపాటు పలువురు సినీ ప్రముఖులు జాతకాలను కూడా వెల్లడించారు.ఒక ప్రముఖ తెలుగు యాంకర్ సమస్యల నుంచి బయట పడుతుందని వేణుస్వామి తెలిపారు. టాలీవుడ్ సూపర్ స్టార్ హీరో ఒకరు సినిమా ఇండస్ట్రీ నుంచే నిష్క్రమిస్తారని తెలిపారు. ఆరగ్యో పరమైన ఇబ్బందులతో రిటైర్మెంట్ ప్రకటిస్తారని తెలిపారు. అంతేకాకుండా బాలీవుడ్ హీరోయిన్ వ్యక్తిగత విషయాలను వెల్లడించారు. ఒక సంచలన విషయం నుంచి ఆమె బయట పడుతుందని తెలిపారు.ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాలు ఎక్కువగా ఉంటాయని వేణుస్వామి వెల్లడించారు. మునుపటికంటే ఎక్కువ స్థాయిలో తీవ్ర భూకంపాలు వస్తాయని తెలిపారు. అగ్ని పర్వతాలు బద్ధలవుతాయని, అతి వృష్టి లేదా అనావృష్టి ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఇవన్నీ పూర్తిగా ఏడాదిలో జరుగుతాయని తెలిపారు. త్వరలోనే రాశులకు సంబంధించి ఎలాంటి మార్పులు ఉంటాయో తెలియజేస్తానని పేర్కొన్నారు. వాటిని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేస్తానని తెలిపారు.



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## మిషన్ భగీరథపై డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష



**ఖమ్మం, ప్రభాతసూర్యుడు :** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మిషన్ భగీరథ పై సమీక్ష చేసారు. సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ గౌతం, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఇతర అధికారులు హాజరయ్యారు. మిషన్ భగీరథ సీ.ఈ కే శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మిషన్ భగీరథ పథకం గురించి వివరించారు. మిషన్ భగీరథ పైప్ లైన్ వేసే క్రమంలో రోడ్లను తవ్వి వదిలేయడం వల్ల ఏర్పడిన గుంతలతో ప్రమాదాలు జరుగుతున్నందున వాటికి వెంటనే మరమ్మతులు చేయించాలని భట్టి ఆదేశించారు. మిగిలిపోయిన మిషన్ భగీరథ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మధిర నియోజకవర్గంలోని కట్టలేరు ప్రాజెక్టు లెఫ్ట్, రైట్ కెనాల్ పూర్తి చేయడానికి కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. జాలిముడి ప్రాజెక్టు పనులు పూర్తి చేయకుండా, మేయింటేనెన్స్ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ బిల్లులు నిలిపివేసి, బ్లాక్ లిస్టులో పెట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.

# గులాబీతోటలో అవినీతి పందిరి!




- గులాబీ నేతల అక్రమాలపై చెవులుకొరుక్కుంటున్న ప్రజలు
- జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త తీరుపై చర్చోపచర్చలు
- పందుల బెడద ఉందనే ఫిర్యాదుతో వాటితోనే వ్యాపారం
- కాంగ్రెస్‌పై విమర్శలతో సోషల్‌మీడియాలో కౌంటర్‌లు
- బీఆర్ఎస్ పాలనలో అవినీతి రాజ్యమేలిందంటూ విమర్శలు
- పార్లమెంటు ఎన్నికల ముందు రసవత్తరంగా రాజకీయాలు

**మహబూబ్ నగర్, ప్రభాతసూర్యుడు :** మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయాం. ప్రజలు అనవసరంగా భారత రాష్ట్ర సమితిని ఓడించారు. కెసిఆర్ ను ఓడించి పెద్ద తప్పు చేశారు. కాంగ్రెస్ 420 హామీలతో అధికారంలోకి వచ్చింది. వంద రోజుల్లో అవి అమలు చేయకపోతే ప్రజలు ఆ పార్టీని బొంద పెడతారు. పార్లమెంట్ ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల మాదిరి కాకుండా.. భిన్నమైన ఫలితాలు రావాలి. తెలంగాణ వాదాన్ని, తెలంగాణ వాణిని వినిపించాలి అంటే భారత రాష్ట్ర సమితి అభ్యర్థులను పార్లమెంటుకు పంపించాలి. ఇదీ నిన్న కేటీఆర్ తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్లో మాట్లాడిన మాటలు. సరే రాజకీయ నాయకుడు అన్నాక అలాంటి మాటలు మాట్లాడాల్సిందే. పైగా తన పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయింది కాబట్టి.. ఒక పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కాబట్టి.. పార్టీ క్యాడర్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాలి అంటే అలాంటి మాటలు మాట్లాడాల్సిందే.కానీ ఇక్కడ కేటీఆర్ మర్చిపోతోంది ఏంటంటే తన ప్రభుత్వ హయాంలో.. ముఖ్యమంత్రి కార్యాలయంలో కొందరు అధికారులు ఎలా తిష్ట వేసుకున్నారో.. వారి కోర్టు కేసులకు ప్రభుత్వ ఖజానా నుంచి డబ్బులు ఎలా చెల్లించారో? తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ విభాగం నుంచి తీసుకున్న అప్పును ఓ ఎమ్మెల్యే తిరిగి చెల్లించకుండా ఎలాంటి కథలు పడుతున్నాడో.. ఓ ఎమ్మెల్యే ప్రభుత్వానికి ఇవ్వాల్సిన లేవి బియ్యం ఇవ్వకుండా ఎలా బయట అమ్ముకున్నాడో.. చివరికి ఓ మున్సిపల్ చైర్మన్ చివరికి పందులను కూడా వదలకుండా అమ్ముకొని.. ఎలా సొమ్ము చేసుకున్నాడో.. వీటన్నిటిని ఇంకా తెలంగాణ ప్రజలు మర్చిపోలేదు. పైగా ప్రభుత్వం ఏర్పడి నెల కూడా కాలేదు. సహజంగా కొత్త ప్రభుత్వానికి ఆరు నెలల పాటు ఒక హనీమూన్ పీరియడ్ అంటూ ఉంటుంది. అంతటి కేసీఆర్ కూడా ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇద్దామని అన్నాడు. అయితే కేటీఆర్ మాట్లాడిన మాటలు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికలకు కార్యకర్తలను సన్నద్ధం చేయాల్సిన సమయంలో ఆయన మాటలు హద్దు దాటాయి. కాంగ్రెస్ అలవికాని హామీలు ఇచ్చిందంటున్న కేటీఆర్.. మరి బీఆర్ఎస్ కూడా అలాంటి హామీలనే ఎన్నికల ముందు ఇచ్చింది. మరి వాటిని ఎలా అమలు చేసేది?పదేపదే భారత రాష్ట్ర సమితి నాయకులను పార్లమెంటు పంపించాలి అని చెప్పిన కేటీఆర్.. క్షేత్రస్థాయిలో కొన్ని విషయాలను ఇప్పటికీ మర్చిపోతున్నారు.. వారి ప్రభుత్వ హయాంలో భారత రాష్ట్ర సమితి నాయకుల దోపిడీ తాలూకూ పర్వాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. చివరికి ఆ పార్టీ నాయకులు పందులను కూడా వదలలేదు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని జడ్చర్ల మున్సిపాలిటీలో చైర్ పర్సన్ భర్త ఏకంగా అక్కడి ప్రజల పందులనే అమ్ముకున్నాడు. మున్సిపాలిటీలో పందుల బెడద వల్ల ఆమె ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఫిర్యాదు చేయడంతో.. పందుల పెంపకం దారులను పోలీసుల సహాయంతో నిర్బంధించి ఆ పందులను విడుదలవారీగా అమ్మాడు. మొత్తం 1.2 కోట్లు వెనకేసుకున్నాడు.. ఆ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచిన తర్వాత పందుల పెంపకం దారులు అసలు జరిగిన విషయాన్ని చెప్పారు. దీంతో ఆ ఎమ్మెల్యే విచారణకు ఆదేశించారు. ప్రస్తుతం మున్సిపల్ చైర్ పర్సన్ భర్త మీద కేసు నమోదయింది. అయితే ఈ కేసు ఎటు పోతుందో తెలియదు గానీ.. ప్రస్తుతానికి అయితే చైర్పర్సన్ కుర్చీకి మాత్రం ఎసరు వచ్చింది. అయితే దీనిపై చైర్ పర్సన్ భర్త మాత్రం ప్రజలు మొరపెట్టుకున్నందువల్లే పందులను అమ్మాల్సి వచ్చిందనే వాదనకు దిగాడు. ప్రజలకు ఇబ్బంది ఉంది అంటే వాటిని బయటకి తరలించాలి గానీ.. ఇలా అమ్మడం ఏంటి అనే ప్రశ్నకి ఆయన వద్ద సమాధానం లేదు. ఇక్కడ కేటీఆర్ అండ్ కో మర్చిపోతున్నది ఏంటంటే.. భారత రాష్ట్ర సమితి నాయకులు ఈ 10 సంవత్సరాలలో సొసైటీ మీద అడ్డగోలుగా దోచుకున్నారు. దేనిని కూడా వదిలిపెట్టలేదు. చివరకు ప్రజల పందులను కూడా అమ్ముకున్నారు. ఇలాంటి వాళ్ళను పక్కన పెట్టుకుని.. పార్టీలో ఉంచుకుని.. కాంగ్రెస్ ను 420 అని కేటీఆర్ అంటున్నాడు అంటే ఏమనుకోవాలి?! ఇందు కోసమేనా తెలంగాణ వాదాన్ని వినిపించాలి అని అనేది?!




# కవిత పోటేనా..?!

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** తెలంగాణ గడ్డపై తొలిసారిగా జెండా ఎగరవేసిన కాంగ్రెస్ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే దూకుడును ప్రదర్శించాలని చూస్తోంది. మెజార్టీ సీట్లను గెలుచుకోని తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించాలని భావిస్తోంది. ఇప్పటికే ఆ దిశగా కసరత్తు చేయటమే కాకుండా ఈ ఎన్నికల్లో సోనియాగాంధీ తెలంగాణ నుంచి పోటీ చేయాలని రాష్ట్ర నాయకత్వం తీర్మానం కూడా చేసింది. ఈ పరిణామం కాస్త రాజకీయవర్గాల్లో ఆసక్తికరంగా మారింది.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి గాంధీ కుటుంబం తరపున ఎవరో ఒకరు పోటీ చేస్తారనే వాదన రోజురోజుకూ బలపడుతూ వస్తోంది. అందుకు తగ్గట్టుగానే ఇటీవలే జరిగిన టీపీసీసీ సమిక్షలో కూడా ఏకగ్రీవ తీర్మానం చేయటం ఇందుకు బలం చేకూర్చింది. ఈ పరిణామాలను గమనిస్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్.. పార్లమెంట్ ఎన్నికలపై అలర్ట్ అయ్యే ప్రయత్నాలను మొదలుపెట్టింది. నేతలతో సన్నాహక సమావేశాలను నిర్వహిస్తోంది. అయితే నిజంగానే గాంధీ ఫ్యామిలీ నుంచి ఎవరైనా బరిలో ఉంటే ఎలా అనే దానిపై కూడా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోందివచ్చే లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి సోనియాగాంధీ పోటీ చేయాలని రాష్ట్ర నాయకత్వం కోరుతోంది. ఆ దిశగా గట్టిగా ప్రయత్నాలను చేస్తోంది. అయితే ఇందుకు సోనియా అంగీకరిస్తారా లేదా అనేది తేలాల్సి ఉంది. ఇలా కుదరకపోతే ప్రియాంకగాంధీని మరో ఆప్షన్ గానైనా బరిలో దించితే బాగుంటుందని రాష్ట్ర నాయకత్వం అభిప్రాయపడుతుంది. ఈ క్రమంలో సోనియాగాంధీ పోటీపై ప్రాథమికంగా లెక్కలు వేసుకుంటున్న బీఆర్ఎస్ అందుకు తగ్గట్టుగానే ప్రిపేర్ అయ్యే పనిలో పడింది. అలాకాకుండా ప్రియాంక గాంధీ బరిలో ఉన్నా బలమైన అభ్యర్థిని దించాలని భావిస్తోంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన బీఆర్ఎస్ కు వచ్చే పార్లమెంట్ ఎన్నికలు కఠినంగా మారాయని చెప్పొచ్చు. ఇందుకు కారణాలు లేకపోలేదు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో గెలిచిన బీఆర్ఎస్ ఆ తర్వాత 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించని షాక్ తగిలింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 3 పార్లమెంట్ స్థానాలను గెలుచుకోగా బీజేపీ ఏకంగా నాలుగు గెలుచుకొని సత్తాను చాటాయి. ఈ పరిణామం అప్పట్లో బీఆర్ఎస్ కు పెద్ద షాక్ గా మారింది. ప్రస్తుతం ప్రతిపక్ష స్థానంలో ఉన్న బీఆర్ఎస్ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ని సీట్లు గెలుస్తుందనే అనే దానిపై అంచనా వేయటం కూడా కష్టంగానే మారింది. ఓవైపు తెలంగాణ కాంగ్రెస్ సరికొత్త జోష్‌తో ఉండగా మరోవైపు బీజేపీ కూడా తెలంగాణపై గట్టిగానే గురి పెట్టింది. ఈ ఎన్నికల్లో అన్ని పార్టీల కంటే ఎక్కువ సీట్లను గెలుచుకోవాలని చూస్తోంది. ఈ పరిస్థితుల్లో నిజంగానే గాంధీ కుటుంబం తెలంగాణ నుంచి పోటీ చేస్తే.. బీఆర్ఎస్ కు మరో సవాల్ అనే చర్చ మొదలైంది.వచ్చే ఎన్నికల్లో తెలంగాణ నుంచి గాంధీ కుటుంబం బరిలో ఉంటే ఏ స్థానం నుంచి పోటీ చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది. అయితే ప్రధానంగా మెదక్, మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానాలు తెరపైకి వస్తున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి ఓడిపోయిన రేవంత్ రెడ్డి(ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి) 2019లో మల్కాజ్ గిరి పార్లమెంట్ నుంచి ఎంపీగా గెలిచారు. ఇక 1980లో మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి ఇందిరాగాంధీ పోటీ చేసి విజయం సాధించారు.ప్రస్తుతం మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ బలంగా ఉండగా మల్కాజ్ గిరి పరిధిలోనూ అదే పరిస్థితి ఉంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో చాలా జిల్లాల్లో వెనకబడిన బీఆర్ఎస్ గ్రేటర్ పరిధిలో మాత్రం సత్తా చాటింది. దీనికితోడు కేసీఆర్ సొంత జిల్లా అయిన మెదక్ లో పట్టును నిలుపుకోగలిగింది. ఇక్కడ హరీశ్ రావు అత్యంత కీలకంగా వ్యవహరించారు. అయితే గాంధీ కుటుంబం నుంచి ఎవరైనా తెలంగాణలో(మెదక్) పోటీ చేస్తే ఆ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా ఉంటుందని టీపీసీసీ భావిస్తోంది.గాంధీ కుటుంబం తెలంగాణ నుంచి పోటీ చేస్తే బీఆర్ఎస్ నుంచి కవితను బరిలో దించాలని గులాబీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2014 ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా గెలిచిన కవిత 2019లో బీజేపీ అభ్యర్థి అర్వింద్ చేతిలో ఓడిపోయారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు. ఓవైపు రెండు జాతీయ పార్టీలు బలమైన ప్రత్యర్థులుగా ఉన్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ కు ఈ ఎన్నికలు అతిపెద్ద సవాల్ గా మారనున్నాయి. ఇక గాంధీ కుటుంబం నిజంగానే తెలంగాణ నుంచి బరిలో ఉంటుందా లేదా అనేది తేలాల్సి ఉంది. దీనిపై త్వరలోనే క్లారిటీ రావొచ్చు. పోటీనే ఖరారైతే తెలంగాణ వేదికగా సరికొత్త రాజకీయం జరగటం ఖాయమనే చెప్పొచ్చు?.!



# కబేళాలకు రాజన్న కోడెలు

**వేములవాడ, ప్రభాతసూర్యుడు :** రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి ప్రతిరోజు వేలాదిమంది భక్తులు వచ్చి దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఈ దేవాలయంలో ప్రధాన మొక్కుబడి అయిన కోడె మొక్కు ద్వారా ఏటా ఆదాయంలో ఎక్కువ శాతం ఉంటుంది. అధిక శాతం మంది భక్తులు నిజకోడే ను కూడా సమర్పిస్తారు. గతంలో గోశాలలో పరిమిత సంఖ్య కంటే ఎక్కువ ఉన్న కోడెలను వేలం వేసేవారు. ఆ కోడెలు కబేలాలకు తరలు తున్నాయని, నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు గోశాల ఫెడరేషన్ వారికి అప్పగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీన్ని ఆసరాగా తీసుకున్న కొందరు గోశాల ఫెడరేషన్ పేరుమీద లెటర్ ప్యాడ్స్ ముద్రించి, కోడెలను కబేళాలకు తరలిస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. గత సంవత్సరం దాదాపు 200 కోడెలను గోశాలలకు అప్పగించారు. తాజాగా, మహబూబాబాద్ జిల్లా దుబ్బ గ్రామానికి చెందిన సోమేశ్వర గో సంరక్షణ సమితికి 24 కోడెలను అప్పగించగా, పరిమితికి మించి కోడేలను రవాణా చేస్తున్నారన్న సమాచారంతో ఆ వాహనాన్ని మహబూబాబాద్ పోలీసులు సిజ్ చేసి డ్రైవర్ పై



కేసు నమోదు చేయడంతో అసలు సోమేశ్వర గో సంరక్షణ సమితి లేదన్న విషయం బయటపడింది. కాగా, గోశాలల నిర్వహణ పేరుతో పత్రాలు తీసుకొచ్చి దేవాలయ అధికారులకు ఇవ్వడంతో వారు గుడ్డిగా కోడెలను ఉచితంగా సమర్పించి చేతులు దులుపుకుంటున్నారు. ఈ సంఘటనపై బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ, నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న రాజన్న కోడెల వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని, ఇకముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## ఇద్దరు సైబర్ నేరగాళ్లు అరెస్టు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు సైబర్ నేరగాళ్లను హైదరాబాద్ సైబర్ పోలీసులు అరెస్టు చేశారు. పెట్టుబడులు, ఆన్‌లైన్ గేమ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్నట్లుగా గుర్తించి.. వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి కోటికి పైగా నగదు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సైబర్ క్రైమ్ విభాగం రెండు కీలకమైన కేసులను చేధించిందని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. డఫాబెట్ వెబ్‌సైట్‌లో పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని చెప్పి నిందితులు మోసాలు చేస్తున్నారని తెలిపారు. ఓ వ్యక్తి డఫాబెట్‌లో రూ. 70లక్షలు పెట్టి ఆన్‌లైన్ గేమ్ ఆడారని.. ఆ తర్వాత మోసపోయానని గ్రహించి ఫిర్యాదు చేశారని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన సదరు వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. హరియాణాకు చెందిన హితేశ్ గోయల్ మోసాల్ చేశాడని.. నిందితుణ్ని ఢిల్లీలో అరెస్టు చేశామని తెలిపారు . నిందితుడి నుంచి రూ. 1.40 కోట్ల నగదు సీజ్ చేశామని తెలిపారు. యూనిటీ స్టాక్స్ పేరుతో ఆన్‌లైన్ మోసాలు చేస్తున్న మరో వ్యక్తిని కూడా అరెస్టు చేశామని హైదరాబాద్ సీపీ తెలిపారు.

## పెండింగ్ చలాన్లకు మంచి స్పందన

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** పెండింగ్ చాలన్స్ కు మంచి స్పందన వస్తుందని హైదరాబాద్ జాయిన్ సీపీ విశ్వప్రసాద్ అన్నారు. ఈ నెల 10 వరకు చాలన్స్ క్లియర్ చేసుకునేందుకు అవకాశం ఉంది. వాహనదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి. తెలంగాణ లో 3 కోట్ల 59 లక్షల చలన్స్ పెండింగ్ ఉన్నాయి. అందులో ఈ రోజు వరకు 77 లక్షల చలాన్స్ క్లియర్ అయ్యాయి. 67 కోట్ల రూపాయలు పెండింగ్ చలాన్ అమౌంట్ కలెక్ట్ అయింది. హైదరాబాద్ కమిషనర్ పరిధిలో 18 కోట్లు, సైబరాబాద్ కమిషనర్ పరిధిలో 14 కోట్లు, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 7.15 కోట్లు పెండింగ్ చలాన్స్ అమౌంట్ కలెక్ట్ అయింది. రాష్ట్రంలో మొత్తం 67 కోట్ల పెండింగ్ చలాన్ అమౌంట్ కలెక్ట్ అయింది. ట్రాఫిక్ చలాన్ వెబ్ సైట్ లో ఎలాంటి ఇబ్బందులు లేవు. ఫేక్ చలాన్ వెబ్ సైట్ రెండు ఉన్నాయని సోషల్ మీడియాలో ఆ దృష్టికి వచ్చిందని అన్నారు. అవి 6 నెలల క్రితం సైబర్ నేరగాళ్లు క్రియేట్ చేశారని మా దృష్టికి వచ్చింది. అప్పుడే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాం. ఆ నకిలీ వెబ్ సైట్ లో పేమెంట్ గేట్ వేస్ లేవు. 6 నెలల క్రితం సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ వాళ్లు రెండు నకిలీ వెబ్ సైట్లను బ్లాక్ చేశారు. వానదారులు అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరుతున్నానని అన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# కొత్తపల్లిలో యువతిపై దాడి



### తప్పిన ప్రాణాపాయం

**కరీంనగర్, ప్రభాతసూర్యుడు :** కరీంనగర్ శివారు కొత్తపల్లి పట్టణంలో ఓ ప్రేమ పేరుతో ఘాతుకానికి పాల్పడ్డాడు. ఎన్ని సార్లు కోరినా తనను ప్రేమించడం లేదని తన ఎదురింటి యువతిపై బ్లేడ్తో దాడి చేశాడు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న 24 ఏళ్ల యువతి కావ్య శ్రీ (25 )ని ఇంటి ఎదురుగా ఉండే బొద్దుల సాయి గత మూడు నాలుగేళ్లుగా ప్రేమిస్తున్నాని వెంటపడుతున్నాడు. సదరు విషయం యువతి తన కుటుంబ సభ్యులకు చెప్పడంతో పంచాయతీ పెట్టి యువకుణ్ని హెచ్చరించారు. అయితే కొద్ది కాలం పాటు మౌనంగా ఉన్న సాయి అమ్మాయిని తాను తప్ప ఎవరూ పెళ్లి చేసుకోకూడదు అంటూ పలుమార్లు సన్నిహితుల వద్ద వాదనకు దిగాడు. ఇదే విషయంపై అమ్మాయి తండ్రికి సైతం ఫోన్లో మెసేజ్ పంపిస్తూ ఉండేవాడు.. అయితే అటువైపు నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో అధర్ చూసిన సాయి కావ్య శ్రీ పై దాడికి దిగగా అరుపులు కేకలు విన్న చుట్టుపక్కల వారు సమయానికి స్పందించడంతో ప్రాణాపాయం తప్పింది. గాయపడ్డ యువతిని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్నారు నిందితుల కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.

## సంపాదకీయమ్..

# పైపైకి నిత్యావసరాలు

నిన్నమొన్నటి వరకు వంటనూనెలు, కూరగాయల ధరలు సామాన్యులను భయపెడితే ఇప్పుడా జాబితాలోకి బియ్యం వచ్చి చేరాయి. గతంలో ఎన్నడూ లేనంతగా బియ్యం ధరలు పెరుగుతుండడం కలవరపెడుతున్నది. ప్రస్తుతం క్వింటా సన్న బియ్యం ధర రూ.6,500కు చేరింది. ఇదే అదనుగా భావించి పలువురు బ్రోకర్లు రైస్ మిల్లుల దగ్గర నుంచి కొన్న ధరకు అదనంగా కేజీకి 5 నుంచి 8 రూపాయలు బాదుతున్నారు. ఫలితంగా బహిరంగ మార్కెట్లో 25 కిలోల పాత బియ్యం బస్తా 15వందల రూపాయల పైమాటే. గతేడాది గతేడాది సన్న బియ్యం ధర క్వింటాకు రూ.3 వేల నుంచి రూ.3500 వరకు ఉంది. అదే పాతబియ్యమైతే 4200 వరకు ఉండేది. కానీ ఇప్పుడు 6వేల నుంచి 6వేల 500 వరకు వెళ్లింది.నిన్నమొన్నటి వరకు కిలో బియ్యం రూ. 45 నుంచి రూ.50 మధ్య లభించగా ఇప్పుడా ధర ఏకంగా రూ. 60కి పెరిగింది. కొంచెం మంచి రకాలైతే రూ. 70 వరకు చెల్లించుకోవాల్సి వస్తున్నది. ప్రజలు ఎక్కువగా వినియోగించే సన్న రకాలైన బీపీటీ, హెచ్ఎంటీ, సోనామసూరి ధరలు సగటున క్వింటాలుకు రూ.1000 నుంచి రూ. 1500 వరకు పెరిగాయి. నిరుడు క్వింటాలు రూ. 4,500 నుంచి రూ. 5 వేల మధ్య లభించగా ఇప్పుడు ఏకంగా రూ. 6,200 వరకు పెరిగింది. ఇందులో పాతబియ్యం అయితే రూ.7,500 వరకు పలుకుతున్నది. హెచ్ఎంటీ, బీపీటీ కొత్త రకం బియ్యం ధర గతంలో క్వింటాలుకు రూ. 3,300 నుంచి రూ. 3,500 వరకు ఉండగా ఇప్పుడది రూ. 4,500కు చేరింది. మొత్తంగా బియ్యం ధరలు సగటున రూ. 1000 పెరిగాయి.బియ్యం ధరల పెరుగుదలకు ఆయా రాష్ట్రాల్లో వరిసాగు తగ్గడం కూడా ఒక కారణమని చెప్తున్నారు. నిజానికి ఈ వానకాలంలో దేశవ్యాప్తంగా వరిసాగు పెరిగినప్పటికీ కొన్ని రాష్ట్రాల్లో మాత్రం వర్షాభావ పరిస్థితులకు తోడు, మరికొన్ని రాష్ట్రాల్లో వరదల కారణంగా భారీగా పంటనష్టం సంభవించింది. ఇది అంతిమంగా బియ్యం ధరపై ప్రభావం చూపిస్తున్నది. దీనికితోడు సన్నాల సాగు కూడా గణనీయంగా పడిపోయింది. ప్రతి ఏటా వానకాలంలో మొత్తం సాగులో 50 శాతం సన్నాలు ఉండగా, ఈసారి మాత్రం 30 శాతానికే పరిమితమైంది. తెలంగాణలో ఈ వానకాలంలో రికార్డుస్థాయిలో 65 లక్షల ఎకరాల్లో వరిసాగైంది. ఈ లెక్కన దాదాపు 1.40 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి కావాల్సి ఉండగా పౌరసరఫరాల సంస్థ కొనుగోలులో ఇది 45 లక్షల టన్నులకే పరిమితమైంది. గతంలో ఎంతోకొంత సన్నాలు వచ్చేవి. ఈ సీజన్లో మాత్రం కేజీ బియ్యం కూడా కొనుగోలు కేంద్రాలకు రాలేదు. బియ్యం ధరలు అమాంతం పెరగడంతో సామాన్యుల బడ్జెట్కు చిల్లు పడుతున్నది.బియ్యానికి ప్రస్తుతం ఉన్న డిమాండ్ను మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. హైదరాబాద్లో సాధారణ రకం బియ్యం 25 కిలోల బస్తా ధర రూ. 180 నుంచి రూ. 250 చొప్పున పెరిగింది. ఈ లెక్కన గతంలో రూ.1200 ఉన్న 25 కిలోల బస్తా ధర ప్రస్తుతం రూ. 1,350 వరకు ఉంది. ఫైన్ క్వాలిటీ బియ్యమైతే రూ. 1,650–1,800 మధ్య పలుకుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే ముమ్మందు ధరలు మరింత పెరగక తప్పని పరిస్థితి నెలకొంటుందని వ్యాపారులు చెప్తున్నారు.ద్ది నెలలుగా నిత్యావసరాల ధరలు స్థిరంగా పెరుగుతున్నాయి. దేశ వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉండటంతో వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడి తగ్గిపోయింది. ఈ ఏడాది ఖరీఫ్లో సాగు విస్తీర్ణం కూడా గణనీయంగా తగ్గింది. సాధారణంగా రైతులు ఎక్కువగా వానకాలం సీజన్లోనే సన్న వడ్లు సాగు చేస్తుంటారు. అయితే.. ఈ వానకాలంలో జిల్లాలో సన్న ధాన్యం సాగు గణనీయంగా తగ్గినట్లు వ్యవసాయ శాఖ యంత్రాంగం అంటున్నది. అటు తుఫాను ప్రభావంతో కూడా బియ్యం ధరలు మరింత పెరుగనున్నాయి. మరోవైపు బియ్యం ధరలు పెరుగుతాయని ముందుగానే ఊహించిన వ్యాపారులు.. పక్కా పథకంతో ఉన్నారు. రైతుల నుంచి సన్న వడ్లను ఇప్పటికే కొనుగోలు చేశారు. వాటిని బియ్యంగా మార్చి ధరలు పెరిగినప్పుడు అమ్ముకుంటున్నారు. పలు చోట్ల కృత్రిమ కొరత సృష్టించి ధరలు భారీగా పెరిగేలా చేస్తున్నారంటూ ప్రజలు వాపోతున్నారు.ఇదిలా ఉంటే, వర్షకాలంలో చాలా మంది రైతులు దొడ్డు రకం వడ్లను మాత్రమే పండించారు. సన్న వడ్ల దిగుబడి తక్కువగా ఉంటుంది. పైగా సన్నాలకు చీడపీడల బాధలు ఎక్కువ. దీంతో రైతులు సన్నాలకు బదులుగా దొడ్డు వడ్లనే పండించారు.. పంట సాగుబడి తగ్గటం వల్ల కూడా సన్నాల ధరలు పెరిగినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

# అద్దంకి, బండ్ల.. ఇద్దరిలో ఎవరికి?



- ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ మల్లగుల్లాలు
- అవకాశం కోసం అధినాయకుల చుట్టూ ప్రదక్షిణలు
- రెండు స్థానాల్లో పోటీకి 9మంది తీవ్ర ప్రయత్నాలు
- మైనారిటీలకు ఇవ్వాలనే యోచనలో అధిష్టానం
- ఎవరికి దక్కుతుందోనని ఆశావహులు ఎదురుచూపు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన రెండు స్థానాలకు ఈ నెల 29న పోలింగ్ జరగనుంది. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలుగాఉన్న కడియం శ్రీహరి స్టేషన్ఘన్పూర్ నుంచి, పాడి కౌశిక్ రెడ్డి హుజూరాబాద్ నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. వాళ్లు ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేయడంతో ఆ సీట్లు ఖాళీ అయ్యాయి. వారిద్దరి పదవీకాలం 2027 నవంబర్30 వరకు ఉండటంతో ఉప ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఈ నెల 11న నోటిఫికేషన్ జారీ చేయనుంది. 18 వరకు నామినేషన్లకు గడువు ఉంటుంది. 19న స్క్రూటినీ చేస్తారు. 22 వరకు ఉపసంహరణకు గడువు ఉంటుంది. 29న పోలింగ్ నిర్వహించి .. అదే రోజు 5 గంటల నుంచి ఓట్లు లెక్కించి విజేతలను ప్రకటిస్తారు.ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం రెండు స్థానాలల్లో పార్టీల బలాబలాలను బట్టి.. రెండు ఎమ్మెల్సీల్లో ఒకటి అధికార కాంగ్రెస్ కు దక్కే అవకాశం ఉంది. దీంతో అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీలు పొందిన వారు, ఎన్నికల్లో పరాజితులైన వారు, సీనియర్ నాయకులు తీవ్రంగా పోటీ పడుతున్నారు. పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ లో ఆశావహుల సంఖ్య భారీగానే ఉంది.

### రేసులో అద్దంకి దయాకర్..

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకు అవకాశం కల్పించాలని హైకమాండ్ ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మహేష్ కుమార్గౌడ్, జగ్గారెడ్డి, సీనియర్ నేత హర్కారే వేణుగోపాల్ కోరుతున్నట్లు సమాచారం. మైనారిటీ వర్గానికి ప్రాతినిథ్యం కల్పించాలని అధిష్ఠానం నుంచి సంకేతాలు ఉన్నందున తమ పేర్లు పరిశీలించాలని షబ్బీర్ అలీ, అజారుద్దీన్, ఫెరోజ్ఖాన్ కోరుతున్నట్లు తెలిసింది. ఇటీవలి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేసిన మైనారిటీ వర్గం నేతలు షబ్బీర్ పీర్ అహ్మద్, అలీ మస్కతీ పేర్లు సైతం వినిపిస్తున్నాయి. వీరితోపాటు సీఎం రేవంత్రెడ్డికి (అఓ ఖీవలజీనిబిష్ఠ ఖీవటటఎ) సన్నిహితుడైన వేం నరేందర్రెడ్డి, అద్దంకి దయాకర్, బండ్ల గణేష్ తదితరులు తమకు అవకాశం కల్పించాలని ఇప్పటికే అధిష్ఠానానికి అభ్యర్థనలు పంపినట్టుసమాచారం.

# సిటీలో మూడెంచల భద్రత

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో నగరం లో పలు ప్రదేశాలు హై సెక్యురిటీ జోన్లుగా మారాయి. గత ప్రభుత్వం లో కేవలం రెండు ప్రదేశాలు మాత్రమే సెక్యూరిటీ జోన్లు గా ఉండేవి. ఇప్పుడు అవి కాస్త ఎక్కువ అయ్యాయి. దీంతో ఎక్కడ చూసినా పోలీస్ భద్రత కనిపిస్తుంది. సీఎం రేవంత్ నివాసం, సచివాలయం, ప్రజాభవన్, గాంధీ భవన్, ధర్నా చౌక్, అసెంబ్లీ ఇవే ప్రస్తుతం పోలీసుల భారీ బందోబస్తు చేసిన ప్రదేశాలు. సీఎం తన నివాసం నుండి సచివాలయం, గాంధీ భవన్ ఎటు వెళ్ళాలి అన్నా భద్రత కచ్చితం. దీంతో వచ్చి పోయి ప్రతి రూట్ ను పోలీసులు తమ అధీనం లోకి తీసుకుంటున్నారు. ఓ వైపు జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసం వద్ద నిరంతరం సెక్యూరిటీ తో పాటు వెళ్ళేవరకు సీఎం ఎటు వెళ్లిన భద్రత ఉంటుంది.ప్రతి రోజు సీఎం తో సహా మంత్రులు సచివాలయం వద్దకు రావడం తో అక్కడ కూడా సుమారు 200పైగా పోలీసులు పహారాలో ఉంటున్నారు.



సచివాలయంలో పరిధి లోనే హుస్సేన్ సాగర్, లుంబిని పార్క్, అమరవీరుల స్థూపం లాంటి ప్రదేశాలు ఉండటం తో చాలా మంది ప్రర్యటకులు అక్కడకి వస్తూ ఉంటారు. అదే సమయం లో సచివాలయంలో సీఎం తో సహా మంత్రులు ఉండటం తో భారీ భద్రత ప్రతి రోజు కనిపిస్తూ ఉంటుంది.ఇ క్కడ నిరంతరం పోలీసులగా నిఘా ఉంటుంది.సచివాలయం తరువాత ప్రజాభవన్.. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రజా భవన్ ను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. దింతో సుదూర ప్రాంతాల నుండి వివిధ రకాల సమస్యలతో ప్రజా భవన్ కు ప్రజలు తరలిరావడంతో ప్రతి మంగళ శుక్రవారాలలో ప్రజాభవన్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు హై సెక్యూరిటీ ని కలిపిస్తున్నారు పోలీసులు. అక్కడే తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నివాసం కూడా ఉండడంతో మరింత ఫోకస్ గా ప్రజాభవన్ ఉంటుంది. దీంతో పోలీసులు ప్రజా దర్బార్ లేని సమయంలో కూడా సెక్యూరిటీ జోన్ గా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఇక మరోవైపు అసెంబ్లీ వద్దకు మంత్రులు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు రావడంతో మూడంచెల భద్రతను అసెంబ్లీ ప్రాంగణంలో ఉంచుతున్నారు

# ముంబైలో బాంబు కలకలం

### ఛత్రపతి శివాజీ మ్యూజియం సహా 8 సంస్థలకు బెదిరింపులు

**ముంబై, ప్రభాతసూర్యుడు :**



ముంబై లోని పలు సంస్థలకు బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. 8 సంస్థలను లక్ష్యంగా చేసుకొని కొందరు ఈ బెదిరింపులకు పాల్పడ్డారు. ముంబై కొలాబా ప్రాంతంలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ మ్యూజియం వర్లీలోని నెహ్రూ సైన్స్ సెంటర్ బైకుల్లా జూ సహా పలు సంస్థలను బాంబులతో పేల్చేస్తామంటూ బెదిరించారు. శుక్రవారం సాయంత్రం ఆయా సంస్థలకు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. ముందుగా మ్యూజియంకు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు చెప్పారు.బెదిరింపు మెయిల్స్తో అప్రమత్తమైన అధికారులు నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అదేవిధంగా బెదిరింపులు వచ్చిన సంస్థల వద్దకు బాంబ్ స్క్వాడ్ చేరుకొని తనిఖీలు చేపట్టింది. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ కనిపించలేదు. ఆయా సంస్థలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈమెయిల్స్ ఆధారంగా నిందితుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు కొలాబా పోలీస్ స్టేషన్లో గుర్తు తెలియని వ్యక్తులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.కాగా, గత కొన్ని రోజులుగా దేశంలోని పలువురు ప్రముఖులు, పారిశ్రామివేత్తలు, విమానాశ్రయాలు, బ్యాంకులు, ప్రముఖ ఆలయాలకు బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. గతేడాది డిసెంబర్లో ముంబైలోని పలు బ్యాంకులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్డీఎఫ్సీ, ఐసీఐసీఐ బ్యాంకులకు ఖిలాఫత్ ఇండియా మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఆ తర్వాత ఢిల్లీ, జైపూర్, లక్నో, చండీగఢ్, ముంబై, చెన్నై, అమ్మదాబాద్ ఎయిర్పోర్టులపై బాంబు దాడి చేయబోతున్నట్లు కొందరు ఆగంతకులు ఈమెయిల్ ద్వారా బెదిరించారు. గురువారం కూడా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కు బాంబు బెదిరింపులు వచ్చాయి. అయోధ్యలో నిర్మించిన రామ మందిరం తో సహా పేల్చేస్తామంటూ సీఎంను బెదిరించారు. ఆ తర్వాత నిన్న అంటే శుక్రవారం కోల్కతా లోని ఇండియన్ మ్యూజియం కు బాంబు బెదిరింపులు వచ్చాయి.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి షాక్ ఇచ్చిన సీనియర్ అడ్వకేట్

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్కు షాక్ ఇచ్చారు సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గీ. రెండు లిక్కర్ కంపెనీల మధ్య ఏర్పడిన వివాదం కేసులో విచారణ జరుగుతున్న సమయంలో ఆయన రెండు విస్కీ బాటిళ్లను తెచ్చి సీజేఐ చైర్ ముందు పెట్టారు. మధ్యప్రదేశ్కు చెందిన పెర్నాడ్ రికార్డ్ కంపెనీ దావా చేసిన కేసులో సీజేఐ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. లండన్ ప్రైడ్ పేరుతో ఇండోర్కు చెందిన జేకే ఎంటర్ప్రైజెస్ కంపెనీ మద్యం ఉత్పత్తి చేస్తోందని, ఆ కంపెనీని అడ్డుకోవాలని పెర్నాడ్ రికార్డ్ కంపెనీ సుప్రీంలో పిటీషన్ వేసింది.ఈ నేపథ్యంలో జరిగిన విచారణ సమయంలో.. ముకుల్ రోహత్గీ ఆ రెండు కంపెనీలకు చెందిన మద్యం బాటిళ్లను తెచ్చి సీజే ముందు పెట్టారు. అక్కడ జరిగిన పరిణామాలను చూసి అవాక్కయిన బెంచ్ సభ్యులు.. గట్టిగా నవ్వి.. మీతో బాటిళ్లు తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. రెండు కంపెనీల మద్యం సీసాల్లో ఉన్న సమానత్వాన్ని చూపేందుకు ఇలా చేయాల్సి వచ్చిందని రోహత్గీ తెలిపారు.ఈ కేసులో జరిగిన ట్రేడ్మార్క్ ఉల్లంఘన గురించి ఆయన వివరించారు. కేసును విచారించిన ధర్మాసనం.. మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చింది. ఈ కేసులో తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తున్నట్లు సీజే తెలిపారు.



# అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందింది: ఖర్గే

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :**
అయోధ్యలో రామాలయాన్ని ఈనెల 22వ తేదీన ఓపెన్ చేయనున్న విషయం తెలిసిందే. ఆ ప్రారంభోత్సవానికి సంబంధించిన ఆహ్వానం అందిందని, త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే తెలిపారు. ఈడీ, ఐటీ లాంటి శాఖలను బీజేపీ దుర్వినియోగం చేస్తోందన్నారు. భారత్ జోడో న్యాయ యాత్రలో పాల్గొనేందుకు పౌరహక్కుల నేతల్ని ఆహ్వానించినట్లు ఖర్గే వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త కార్మిక చట్టాలను ఆయన వ్యతిరేకించారు. నియంతృత్వ సంకేతాలన్నారు. మణిపూర్లో చాలా దురదృష్టకర సంఘటనలు జరిగాయని, కానీ ఫోటో షూట్ల కోసం మోదీ బీచ్లకు వెళ్లారు కానీ మణిపూర్కు ఎందుకు వెళ్లలేదన్నారు. భారత్ జోడో న్యాయ యాత్రకు చెందిన లోగోను, నినాదాన్ని ఆయన ఆవిష్కరించారు.





Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215